సాక్షి
యాదాద్రి భువనగిరి
శుక్రవారం । 13 । జనవరి । 2023



పండుగకు వెళ్లండిలా..

సంక్రాంతికి ప్రజలు సొంతూరికి పోతున్నారు ప్రమాదాల నివారణకు పోలీసు, జీఎమ్మార్ అధికారులు చర్యలు చేపట్టింది. - IIలో



ట్రావెల్ బస్సులు ఢీ

చౌటుప్పల్ పరిధిలోని గుండ్లబావి స్టేజీ వద్ద రెండు ట్రావెల్ బస్సులు ఢీకొనడంతో 12 మంది గాయపడ్డారు. - IIలో

గరిష్ఠం/కనిష్ఠం
31.0°/15°

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రిపూట చలి ఎక్కువగా ఉంటుంది.

న్యూస్‌రీల్

వరి నేరుగా సాగు చేస్తేనే తక్కువ ఖర్చు



పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

మోటకొండూర్ : వరిని నేరుగా సాగు చేయడం వల్ల తక్కువ ఖర్చు వస్తుందని, అధిక దిగుబడి సాధించవచ్చని ఆలేరు ఏడీఏ పద్మావతి సూచించారు. మెటకొండూరులో రైతులు భూమండ్ల పాండు, చంద్రశేఖర్ నేరుగా సాగు చేస్తున్న వరి క్షేత్రాలను గురువారం ఆమె పరిశీలించారు. నేరుగా సాగు చేయడం వల్ల నారు తీయటం, కూలీల ఖర్చు, ఇతర వేస్టేజ్ ఉండదన్నారు. అదే విధంగా చామాపూర్ గ్రామ పరిధిలో ఏఈఓలు చేపట్టిన పంటల వివరాల నమోదును ఏడీఏ పరిశీలించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, రైతులు ఉన్నారు.

మాణిక్‌రావు థాక్రేను కలిసిన కుంభం



రాష్ట్ర ఇన్‌చార్జ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా నియమితులైన మాణిక్‌రావు థాక్రేను గురువారం గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం కోసం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు.

రఘునాథపురం మండలం కోసం తీర్మానం



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

రాజాపేట : రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. తీర్మానపత్రాన్ని ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డికి అందజేశారు. అదే విధంగా ప్రభుత్వ శాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ తప్పనిసరి



పోలీసులు సీజ్ చేసిన ద్విచక్రవాహనాలను పరిశీలిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి

చౌటుప్పల్ : వాహనాలకు నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా, పూర్తిస్థాయి అంకెలతో ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని డీసీపీ నారాయణరెడ్డి హెచ్చరించారు. చౌటుప్పల్ పట్టణలో గురువారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సరైన నంబర్ ప్లేట్లు లేని 40 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. రిజిస్ట్రేషన్ జరిగిన ప్రకారంగా నంబర్ ప్లేట్ ఉండాలన్నారు. అంకెలను తొలగించడం, తప్పుగా చూపించడం చట్టవ్యతిరేకమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వాహనాలను సీజ్ చేయడంతో పాటు ఓనరుపై కేసు నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో ఏసీపీ నూకల ఉదయ్‌రెడ్డి, సీఐ ఎర్రమాద మల్లికార్జున్‌రెడ్డి, ఎస్సై అనిల్ ఉన్నారు.

78 మందికి సదరం పరీక్షలు

భువనగిరి : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో గురువారం సదరం క్యాంప్ నిర్వహించారు. శిబిరానికి 78 మంది హాజరుకాగా వారందరికీ వైద్యులు పరీక్షలు చేశారు. కంటి, ఆర్థోపెడిక్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదరం క్యాంప్ ఇన్‌చార్జ్ సుమన్, ఆపరేటర్ రాణి పాల్గొన్నారు.

సెలవులొచ్చాయ్..

భువనగిరి: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు శుక్రవారం నుంచి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఈ నేపథ్యంలో గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు గురువారం స్వగ్రామాలకు బయలుదేరి వెళ్లారు. దీంతో భువనగిరి బస్టాండ్‌లో రద్దీ నెలకొంది. సకాలంలో బస్సులు రాకపోవడంతో విద్యార్థులు గంటల తరబడి నిరీక్షించారు. కొందరు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. కాగా పాఠశాలలు తిరిగి ఈనెల 17న పునఃప్రారంభం కానున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి ఒక ప్రకటలో తెలిపారు.





భువనగిరి : బ్యాగులతో స్వగ్రామాలకు వెళ్తున్న విద్యార్థులు, ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు ఎక్కడానికి పోటీపడుతున్న విద్యార్థులు

నృసింహుడికి నిత్యారాధనలు



యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నిత్యపూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు. వేకువజామునే ప్రధానాలయాన్ని తెరిచిన ఆచార్యులు శ్రీస్వామి వారికి సుప్రభాతం, ఆరాధన, స్వయంభూలకు నిజాభిషేకం నిర్వహించి, తులసీ దళాలతో అర్చించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఇక ముఖ మండపంలోని ఉత్సవమూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచన పూజలు చేపట్టారు. ఆలయ మండపంలో శ్రీసుదర్శన నారసింహహోమం, గజవాహనసేవ, నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సాయంత్రం జోడు సేవ, సహస్రనామార్చన గావించారు.

వేగ నియంత్రణేదీ?

రహదారులపై బ్లాక్ స్పాట్ల గుర్తింపు

- వాహనాలకు స్పీడ్ లిమిట్ అమలు చేయాలని రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో నిర్ణయం
- 40 రోజులు గడిచినా ఆ దిశగా పడని అడుగులు
- తరచుగా రోడ్డు ప్రమాదాలు.. గాల్లో కలుస్తున్న ప్రాణాలు

వరంగల్ జిల్లాకు చెందిన బల్లా విశ్వనాథ్ కూతురు బీబీనగర్ ఎయిమ్స్‌లో పీజీ చదువుతోంది. తన కూతురును కళాశాలకు తోలిపోవడానికి బస్సులో తీసుకువచ్చాడు. కళాశాలకు పంపించిన అనంతరం విశ్వనాథ్ రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో విశ్వనాథ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. నిత్యం రద్దీగా ఉండే ఎయిమ్స్ ఎదురుగా వేగ నియంత్రికలు లేవు. జాతీయ రహదారులపై చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. బ్లాక్‌స్పాట్‌లను గుర్తించిన అధికారులు స్పీడ్ లిమిట్ అమలు చేయడం లేదు.


సాక్షి, యాదాద్రి : రహదారులపై వాహనాలు దూసుకొస్తున్నాయి. తొందరగా గమ్యస్థానానికి చేరుకోవాలన్న ఆతృత, మితిమీరిన వేగం, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం.. కారణం ఏదైనా అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గడిచిన రెండేళ్లలో జిల్లా పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 400 మంది వరకు మృతి చెందడం పరిస్థితికి అద్దం పడుతోంది. క్షతగాత్రులు వందల్లోనే ఉన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణాలను విశ్లేషించిన రవాణా శాఖ.. వేగ నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కానీ, ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు.

76 ప్రాంతాల్లో స్పీడ్ లిమిట్ అమలుకు నిర్ణయం

కలెక్టర్ అధ్యక్షతన రోడ్ భద్రతా కమిటీ అధికారులు గత ఏడాది నవంబర్ 30వ తేదీన కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సమావేశం అయ్యారు. రోడ్డు ప్రమాదాలకు గల ప్రధాన కారణాలపై విశ్లేషించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై వేగ నియంత్రణ చర్యలపై చర్చించారు. స్పీడ్ లిమిట్‌కు కమిటీ ఆమోదం తెలిపింది. జిల్లా వ్యాప్తంగా 900 కిలో మీటర్ల మేర 76 ముఖ్యమైన ప్రాంతాల్లో వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ, రోడ్లపై ఎంత వేగంతో ప్రయాణించాలనే విషయంపై స్పష్టత లేదు. ఫలితంగా వాహనాల వేగానికి కళ్లెం పడడం లేదు.



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం స్టేజీ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతం



జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మరణాలు
2021	503	182
2022	591	218



బీబీనగర్‌లో ప్రమాదకరంగా రోడ్డు క్రాసింగ్..

వాహనాలు దూసుకొస్తున్నాయి



బీబీనగర్, కొండమడుగు మెట్టు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు రాకపోకలు సాగించడానికి అనుకూలంగా లేవు. అంతేకాకుండా జాతీయ రహదారి పైకి వెళ్లడానికి ఎక్కడ పడితే అక్కడ దారులు ఉండడంతో వాహనదారులు ఇరువైపుల నుంచి నేరుగా ప్రధాన రోడ్డుపైకి దూసుకొస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అవసరమైన ప్రాంతాల్లోనే సర్వీస్ రోడ్డు ఉండాలి.

–అస్గర్ అలీ, బీబీనగర్

అండర్‌పాస్‌లతో పరిష్కారం



హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించిన సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోలేదు. గ్రామాల స్టేజీల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించాల్సి ఉంది. అలా కాకుండా జంక్షన్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు విస్తరణ జరిగి 12ఏళ్లు కావస్తున్నా సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగలేదు.

–చిన్నం మల్లేషం, ధర్మోజిగూడెం, చౌటుప్పల్ మండలం

ప్రమాదాలకు స్పాట్లు

ప్రధానంగా జాతీయ రహదాలపై ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై తూప్రాన్‌పేట, ఇబ్రహీంపట్నం చౌరస్తా, దండుమల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, చౌటుప్పల్ పట్టణంలో వలిగొండ క్రాస్‌రోడ్డు, తంగెడుపల్లి క్రాస్ రోడ్డు, అంకిరెడ్డి గూడెం చౌరస్తా, పంతంగి, రెడ్డిబావి, గుండ్ల బావి చౌరస్తాలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారిపై బీబీనగర్ కొండమడుగు మెట్టు, ఎయిమ్స్, బీబీనగర్ ఎస్‌బీఐ ఎదురుగా, అనంతారం, ఎల్లమ్మగుడి, రామకృష్ణాపురం క్రాస్‌రోడ్డు, రాయగిరి, ఆలేరు, పెంబర్తి కమాన్‌ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించారు. వీటితో పాటు భువనగిరి – చిట్యాల, నాగారం –చౌటుప్పల్, భువనగిరి – తుర్కపల్లి, రాయగిరి – మోత్కూరు, యాదగిరిగుట్ట – తుర్కపల్లి – కీసర రోడ్లు ప్రమాదాలకు జంక్షన్‌లుగా మారాయి.

వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి : స్వామి వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరిలోని స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా ఇనుమడింపజేసిన ఘనత వివేకానందుడికి దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, డీఆర్‌డీఓ మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృధికారి ధనుంజయ్య, మున్సిపల్ వైస్ కిష్టయ్య, కమిషనర్ నాగిరెడ్డి, యువజన సంఘం నాయకులు బాల నర్సయ్య, శివప్రసాద్, భరత్, కరుణ్ తదితరులు పాల్గొన్నారు.



వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

రోజూ 300 మందికి కంటి పరీక్షలు

- 32 బృందాలు ఏర్పాటు చేశాం
- కలెక్టర్ పమేలా సత్పతి

సాక్షి,యాదాద్రి : రోజూ 300 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తామని, అందుకోసం ప్రత్యేకంగా 32 బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈనెల 18నుంచి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు గురువారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో కంటి వెలుగు ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లాలో 8,80,199 మందికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామస్థాయిలో 27, పట్టణ స్థాయిలో 7 మొత్తం 34టీంలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 525 కేంద్రాల్లో రోజూ 300 మందికి నేత్ర పరీక్షలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 7న మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించుకున్నట్లు తెలిపారు. మున్సిపల్, మండల స్థాయిల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 23 ఏఆర్ మిషన్లు, 23 ట్రయల్ బాక్సులు,32 ట్రయల్స్ ఫ్రేమ్స్ జిల్లాకు వచ్చాయన్నారు. జనవరి 18 నుంచి జూన్ 23వ తేదీ వరకు 100 రోజుల పని దినాల్లో కంటి పరీక్షలను నిర్వహిస్తామని తెలిపా రు. కంటి వెలుగును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

తంగడపల్లి జంక్షన్ మూసివేత

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తంగడపల్లి చౌరస్తా జంక్షన్‌ను గురువారం రాత్రి పోలీసులు మూసివేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ తీవ్రమైన నేపథ్యంలో జంక్షన్ మూసివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఏసీపీ నూకల ఉదయ్‌రెడ్డి తెలిపారు. వాహనదారులు, స్థానిక వ్యాపారులు, ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలన్నారు.



యాదాద్రికి జాతీయ నేతలు

- ఖమ్మం బీఆర్‌ఎస్ సభ రోజున లక్ష్మీనర్సింహస్వామి దర్శనం
- 18న సీఎం వెంట రానున్న నాయకులు

సాక్షి, యాదాద్రి: ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ సభ వెళ్తూ వివిధ రాష్ట్రాల సీఎంలు, జాతీయ స్థాయి నేతలు, సీఎం కేసీఆర్ ఈ నెల 18న యాదాద్రికి రానున్నారు. ఢిల్లీ, పంజాబ్, కేరళ సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, పినరయి విజయన్, యూపీ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాద్ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తోపాటు మరికొంత మంది నాయకులు 17న హైదరాబాద్‌కు రానున్నారు. 18 ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లలో యాదగిరిగుట్టకు చేరుకుని శ్రీస్వామి వారి దర్శనం చేసుకుంటారు. యాదాద్రి ప్రధానాలయ ఉద్ఘాటనకు జాతీయ స్థాయి నాయకులను ఆహ్వానిస్తామని గతంలో సీఎం ప్రకటించారు. అయితే అనివార్యకారణాల వల్ల అప్పట్లో జాతీయ స్థాయి నాయకులు ఎవరూ రాలేదు. ఇప్పుడు ఖమ్మం బీఆర్‌ఎస్ బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న నేపథ్యంలో వస్తున్న జాతీయ నాయకులను యాదాద్రి సందర్శనకు తీసుకువస్తున్నారు. యాదాద్రిలో స్వామి దర్శనం అనంతరం ఖమ్మం బహిరంగ సభకు వెళ్లనున్నారు. అయితే, అధికారికంగా ఇంకా ఆదేశాలు రాలేదని దేవస్థానం అధికారులు చెబుతున్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఆదర్శం



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోఎసాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదన్నారు. ఇంటికి పెద్దన్నలా కేసీఆర్ బాధ్యత తీసుకొని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల్ నర్సింహ, సర్పంచ్ బొల్ల లలిత, ఎంపీటీసీ పలుసం రమేష్, కందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, తుమ్మల వెంకట్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, తహశీల్దార్ గణేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్త



చెత్త వ్యర్థాలతో నిండిపోయిన డంపింగ్ యార్డు

- భువనగిరి మున్సిపాలిటీలో రోజుకు 21 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ
- డంపింగ్ యార్డులో స్థలం కొరత
- బయోమైనింగ్ నిలిచిపోవడంతో గుట్టలుగా పేరుకుపోయిన చెత్త

భువనగిరి : జిల్లా కేంద్రమైన భువనగిరి మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోతోంది. గుట్టలుగా చెత్త పడి ఉండడం, దీనిని నిల్వ చేసేందుకు స్థలం సరిపోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికితోడు గతంలో ఏర్పాటు చేసిన బయోమైనింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. సుమారు 2 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రారంభించలేదు. గతంలో కొంత వరకు బయోమైనింగ్ నిర్వహించిన దానికి సంబంధించిన మట్టి సైతం అక్కడే గుట్టలుగా పడి ఉంది.

3 ఎకరాల్లో డంపింగ్ యార్డు

పట్టణ శివారులోని తుక్కాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో 5 ఎకరాల 3 గుంటల స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. ఈ స్థలానికి సంబంధించి సుమారు 2ఎకరాల 3 గుంటల స్థలంలో మలశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక మిగిలిన 3 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డుగా ఏర్పాటు చేసుకుని అందులో చెత్తను నిల్వ చేస్తున్నారు. ఈ డంపింగ్ యార్డు చుట్టూ ప్రహరీని సైతం నిర్మించారు. సేకరిస్తున్న చెత్త నిల్వ ఉంచకుండా 2020లో బయోమైనింగ్ చేసేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చింది. సుమారు రెండు నెలల పాటు బయో మైనింగ్ ప్రక్రియ నిర్వహించింది. ఇదే సమయంలో కరోనా వైరస్ వ్యాపించడంతో కార్మికులు స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో ప్రక్రియ నిలిచిపోయింది. ఇప్పటి వరకు తిరిగి ప్రక్రియ ప్రారంభించకపోవడంతో డంపింగ్ యార్డులో చెత్త కుప్పలు గుట్టలు మారిపోయి చెత్త నిల్వ చేసేందుకు సిబ్బంది ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రైతు బజార్, పాత బస్టాండ్‌లో తడిచెత్తను సేకరించకుండా అక్కడే కంపోస్టు ఎరువుగా మారుస్తున్నారు.

18 ఆటోలు, 4 ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ

భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులు ఉన్నాయి. సుమారు 65 వేలకు పైగా జనాభా ఉంటుంది. ఆయా వార్డుల్లో 12,546 నివాస గృహాలు ఉన్నాయి. ఆయా గృహాల నుంచి నిత్యం తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. పట్టణంలో 18 ఆటోలు, 4 ట్రాక్టర్లు ద్వారా 52 మంది కార్మికులు సమన్వయంతో నిత్యం 21 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. ఇందులో తడి చెత్త 13 మెట్రిక్ టన్నుల నుంచి 14 మెట్రిక్ టన్నుల వరకు.. పొడి చెత్త 5 నుంచి 7 మెట్రిక్ టన్నుల వరకు ఉంటుంది. సేకరించిన చెత్తను పట్టణ శివారులోని తుక్కారం ఎక్స్‌రోడ్డు సమీపంలోని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.

వారం రోజుల్లో బయోమైనింగ్ ప్రారంభిస్తాం



భువనగిరి మున్సిపాలిటీకి చెందిన డంపింగ్ యార్డులో పేరుకుపోతుండడంతో బయోమైనింగ్ ప్రక్రియను తిరిగి వారం రోజుల్లో ప్రారంభిస్తాం. ఇప్పటికే బయోమైనింగ్ చేసే యంత్రం డంపింగ్ యార్డుకు వచ్చింది. త్వరగా పూర్తి చేసేందుకు రెండు యంత్రాలను ఉపయోగించే అవకాశం కూడా ఉంది.

– నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

ప్రమాదకరంగా పద్మానగర్ జంక్షన్



కేతేపల్లి ఎస్సీ కాలనీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు

నకిరేకల్: పట్టణంలో నుంచి జాతీయ రహదారిపై పైకి వచ్చే చోట ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నకిరేకల్‌లోని పద్మానగర్ వద్ద జాతీయ రహదారి ప్రారంభంలో గడిచిన నాలుగేళ్లలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి. సంక్రాంతి పండుగకు వెళ్తున్న వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ ఇక్కడ పోలీసులు ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. నకిరేకల్ నుంచి జాతీయ రహదారి మీదకు వచ్చే క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు అతివేగంతో వస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు.

కేతేపల్లి శివారులో మూడు స్పాట్‌లు..

కేతేపల్లి మండలంలో ఇనుపాముల నుంచి ఉప్పలపహాడ్ వరకు 13కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉంది. ఈ మధ్యలో కొర్లపహాడ్, ఇనుపాముల, కేతేపల్లి ఎస్సీ కాలనీ జంక్షన్‌లను పోలీసులు యాక్సిడెంటల్ స్పాట్‌లుగా గుర్తించారు. పండుగ రద్దీ నేపథ్యంలో ఈ మూడు చోట్ల పోలీసులు చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి నిరంతరం పహారా కాస్తున్నారు. ఆయా జంక్షన్‌లకు అర కిలోమీటరు ముందే సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

నార్కట్‌పల్లిలో నాలుగు చోట్ల..

నార్కట్‌పల్లి మండలంలో నాలుగు ప్రమాద స్పాట్‌లు గుర్తించారు. వివేర హోటల్, గోపలాయపల్లి, ఏపీ లింగోటం, నల్లగొండ పట్టణంలోకి వెళ్లే జంక్షన్‌లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఈ నాలుగు చోట్ల పోలీసులు ట్రాఫిక్ నివారణ చర్యలు చేపట్టారు.

పండుగకు వెళ్లండిలా..

- సంక్రాంతికి హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్తున్న జనం
- 65వ నంబర్ జాతీయ రహదారిపై పెరిగిన వాహనాల రద్దీ
- హైవేపై పలు చోట్ల యాక్సిడెంట్ స్పాట్‌లు
- ఆచితూచి వెళ్లాలంటున్న పోలీసులు



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో విజయవాడ మార్గంలో బారులు తీరిన వాహనాలు

చౌటుప్పల్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్–విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారి రద్దీగా మారింది. ఒకేసారి వేలాది వాహనాలు ఒకే వైపు వెళ్తుండడంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం అవుతుంది. వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం సాగిస్తున్న క్రమంలో ముందుచూపుతో వ్యవహరిస్తే సాఫీగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు.

ఫాస్టాగ్ చూసుకోకుంటే కష్టాలే..

ఫాస్టాగ్ అమలులోకి వచ్చాక టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరే పరిస్థితి చాలా మేరకు తగ్గింది. కొద్ది మంది మినహాయిస్తే దాదాపు వాహనదారులంతా ఫాస్టాగ్ తీసుకున్నారు. ఫాస్టాగ్‌లో డబ్బులు లేకపోయినా, అకౌంట్ స్తంభించినా టోల్ ప్లాజాల వద్ద ఇబ్బంది తప్పదు. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే ఇంటి నుంచి బయల్దేరే ముందే ఫాస్టాగ్‌ను చూసుకుంటే ఇబ్బందులు తలెత్తవు. లేదంటే టోల్‌ప్లాజాల వద్ద రెండింతల రుసుం చెల్లించాల్సి వస్తుంది. పంతంగి టోల్‌ప్లాజా మీదుగా సాధారణ రోజుల్లో ఇరువైపులా 30 నుంచి 40వేల వాహనాలు వెళ్తుంటాయి. సంక్రాంతి, దసరా పండుగల సమయంలో మాత్రం ప్రతిరోజు 50 నుంచి 60వేల వరకు వాహనాలు ఇరువైపులా రాకపోకలు సాగిస్తాయి.

10 టోల్ కౌంటర్లు విజయవాడ వైపే..

చౌటుప్పల్: పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెలకొంది. మొత్తం 16 కౌంటర్లకుగాను విజయవాడ మార్గంలోనే 10 టోల్ కౌంటర్లను ఓపెన్ చేశారు. మండలంలోని హైవేపై అన్ని గ్రామాల జంక్షన్‌ల వద్ద వాహనాల రద్దీ అధికంగా ఉంది. దీంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆయా జంక్షన్‌ల వద్ద హైవే క్రాసింగ్ చేసే స్థానికులు ఆచితూచి వెళ్లాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

అదనపు సిబ్బందిని నియమించాం



సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని టోల్‌ప్లాజా వద్ద, హైవే వెంట అదనపు సిబ్బందిని నియమించాం. ట్రాఫిక్ స్తంభించకుండా చర్యలు తీసుకుంటున్నాం. విజయవాడ మార్గంలో 10టోల్ కౌంటర్లు తెరిచాం. నిరంతరం పెట్రోలింగ్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తాయి. రెస్క్యూ టీంలను అందుబాటులో ఉంచాం. ఎలాంటి ఇబ్బంది ఉన్నా 1033 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలి. ఫాస్టాగ్ కోసం 6కౌంటర్లు ఏర్పాటు చేశాం.

– శ్రీధర్‌రెడ్డి, జీఎమ్మార్ టోల్‌ప్లాజా మేనేజర్, పంతంగి

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక అధికారులు



హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ఎక్కడా ట్రాఫిక్ జాం కాకుడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇందుకోసం ప్రత్యేక పోలీస్ అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించాం. నిరంతరాయంగా 5 వాహనాల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. హైవేపై జంక్షన్‌ల వద్ద వాహనాలు స్తంభించకుండా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాం. మల్కాపురం, తూప్రాన్‌పేట శివారుల్లో క్రేన్‌లను ఏర్పాటు చేశాం. 3అంబులెన్సులను అందుబాటులో ఉంచాం. పోలీస్, జీఎమ్మార్ సిబ్బందిని మూడు రెట్లకు పెంచాం. పట్టణ కేంద్రంలోని తంగడపల్లి చౌరస్తా వద్ద జంక్షన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నాం. ప్రతి రోజు రాత్రి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఇన్‌చార్జిగా ఉంటారు.

– నూకల ఉదయ్‌రెడ్డి, ఏసీపీ, చౌటుప్పల్

10 యాక్సిడెంట్ స్పాట్‌లు



దుర్గాపురం వై జంక్షన్ వద్ద వాహనాల రద్దీ

కోదాడ: కోదాడ నియోజకవర్గ పరిధిలో మాధవరం, మొద్దులచెరువు స్టేజీ, తాడ్వాయి స్టేజీ, మునగాల సెంటర్, ముకుందాపురం, ఆకుపాములు, కొమరబండ వైజంక్షన్, కట్టకొమ్ముగూడెం క్రాసింగ్, దుర్గాపురం వైజంక్షన్‌ల వద్ద ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంది. గతంలో ఈ ప్రదేశాలలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి.

ఇక్కడ చాలా జాగ్రత్త అవసరం..

- మాధవరం వద్ద రోడ్డు మలుపుగా ఉండడంతో పాటు నేలమర్రి క్రాసింగ్ వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది.
- మునగాల సమీపంలోని మొద్దుల చెరువు, త్వాడాయి క్రాసింగ్‌ల వద్ద రోడ్డు దాటేటప్పుడు ఆయా గ్రామాల ప్రజలు జాగ్రత్త వహించాలి.
- మునగాల మండల కేంద్రంలోని వైద్యశాల వద్ద ఉన్న క్రాసింగ్ ప్రమాదకరంగా ఉంది.
- మునగాల మండల పరిధిలోని ముకుందాపురం, ఆకుపాముల వద్ద ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంది. కొమరబండ వైజంక్షన్ నుంచి రాంగ్‌రూట్‌లో ఆకుపాముల వైపు నిత్యం వందల మంది ప్రయాణిస్తుంటారు. ఈ వారం రోజులు అక్కడ రాంగ్‌రూట్‌లో వెళ్లకుండా పోలీసులు చర్యలు చేపట్టాలి.
- కోదాడ పట్టణం లోపలికి వెళ్లే కొమరబండ వైజంక్షన్ వద్ద రోడ్డు క్రాసింగ్ చేసేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.
- కోదాడ బైపాస్‌లో కట్టకొమ్ముగూడెం క్రాసింగ్ రోడ్డు వద్ద గతంలో చాలా ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రోడ్డు దాటే వారు పద్మావతి కాలనీవాసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- కోదాడ బైపాస్ చివరన దుర్గాపురం స్టేజీ వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉండగా, ఇక్కడ క్రాసింగ్‌తో పాటు ఖమ్మం–జడ్చర్ల ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి.

నియంత్రణ చర్యలు చేపట్టాం



పండుగ రద్దీతో కోదాడ సబ్‌డివిజన్ పరిధిలోని మాదారం నుంచి రాష్ట్ర సరిహద్దు రామాపురం క్రాస్‌రోడ్డు వరకు మొత్తం 10 చోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించి తగు నియంత్రణ చర్యలు చేపట్టాం. మునగాల, కోదాడ టౌన్, రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఇప్పటికే పికెట్‌లు ఏర్పాటు చేశాం. జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లో రాంగ్‌రూట్ ప్రయాణం చేయవద్దు. నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు తీసుకుంటాం

– వెంకటేశ్వరరెడ్డి, డీఎస్పీ, కోదాడ

చెక్ పాయింట్‌లు ఏర్పాటు



కట్టంగూర్: ప్రమాదాలు జరిగే నల్లగొండ క్రాస్‌రోడ్డు

కట్టంగూర్: మండల పరిధిలో జాతీయ రహదారి 14కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. పామనగుండ్ల, ఎరసానిగూడెం, మాణిక్యాలమ్మగూడెం, కట్టంగూర్‌లోని నల్లగొండ క్రాస్‌రోడ్డు, శ్రీకృష్ణనగర్, అయిటిపాముల గ్రామశివారులోని చెర్వుఅన్నారం బస్‌స్టాప్ సమీపంలో హైవేపై ఉన్న డివైడర్‌లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా జీఎంఆర్ అధికారులు లైట్లు ఏర్పాటు చేశారు. ఎరసానిగూడెం స్టేజీ సమీపంలో బస్‌షెల్టర్ వద్ద పండుగ రద్దీ దృష్ట్యా పోలీసులు చెక్ పాయింట్ ఏర్పాటు చేశారు. ఈ చెక్ పాయింట్ వద్ద 24గంటలు విధులు నిర్వహించేలా ఎస్‌ఐ, ఏఎస్‌ఐ, ముగ్గురు పోలీసు సిబ్బందిని నియమించారు.

ఎరసానిగూడెం వద్ద చెక్ పాయింట్



సంక్రాంతి పండుగ సందర్భంగా హైవేపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా మండలంలోని ఎరసానిగూడెం స్టేజీ వద్ద చెక్ పాయింట్ ఏర్పాటు చేశాం. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాల రద్దీ పెరిగింది. వాహనదారులకు సహకరించేందుకు నాతో పాటు ఏఎస్‌ఐ, ముగ్గురు పోలీసులు 24 గంటలు విధులు నిర్వహిస్తున్నాం. హైవేపై ఉన్న డివైడర్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశాం.

– డి. విజయ్‌కుమార్, ఎస్‌ఐ, కట్టంగూర్

ప్రమాదాల నివారణకు స్టాపర్లు



చిట్యాలలో హైవే దాటేందుకు చూస్తున్న వాహనదారులు

చిట్యాల: చిట్యాల మండల పరిధిలో సుమారు 25కిలోమీటర్లకు పైగా ఉన్న హైవేపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు. హైవేపై ప్రమాదాల నివారణకు పోలీసు శాఖతో పాటు జీఎమ్మార్ సంస్థ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హైవేపై క్రాసింగ్‌ల వద్ద, ప్రమాదాలు జరిగే చోట స్టాపర్‌లను ఏర్పాటు చేశా రు. ప్రమాదాలు జరిగిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1033కు కాల్ చేస్తే అంబులెన్స్ సౌకర్యంతో పాటు హైవేపై నిలిచిపోయిన వాహనాలను తరలించేందుకు క్రేన్ సౌకర్యం కల్పిస్తున్నారు.

ప్రమాదాలు జరిగేదిక్కడే..

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో మూలమలుపు వద్ద, వెలిమినేడు గ్రామ పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద, వెలిమినేడు నుంచి పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే క్రాసింగ్, పెద్దకాపర్తి శివారులోని గాంధీ గుడి సమీపంలోని క్రాసింగ్, చిట్యాల పట్టణంలోని బస్టాండ్, పోలీస్ స్టేషన్ ఎదురుగా క్రాసింగ్, రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి వద్ద, వట్టిమర్తి గ్రామ బస్‌స్టేజీ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు పోలీస్ శాఖ గుర్తించింది. దీంతో ఇక్కడ స్టాపర్‌లను ఏర్పాటు చేశారు.

ఇలా చేస్తే మేలు..

- హైవేపై ఏర్పాటు చేసిన స్పీడ్ లిమిట్‌కు అనుగుణంగా వేగంతో వాహనదారులు ప్రయాణిస్తే మేలు.
- హైవేపై దాబాల వద్ద ఆగి ఉన్న వాహనాలు ఒక్కసారిగా రోడ్డు మీదుకు వచ్చే ప్రమాదాలున్నాయి. కాబట్టి వాహనదారులు దాబా, హోటల్స్ వద్ద పరిశీలించి వెళ్లాలి.
- నిద్రలేమితో, మద్యం సేవించి ఉన్న వాహనాలు నడపరాదు.
- అనుభవజ్ఞులైన డ్రైవర్‌లను వాహనాల్లో తీసుకెళ్తే బాగుంటుంది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సంక్రాంతి పండుగ వేళ హైవేపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో అతివేగంగా వాహనాలను నడుపుతుంటారు. చిట్యాల మండలం పరిధిలో బ్లాక్‌స్పాట్‌లు ఉన్న చోట హైవేపై ప్రమాదాలు జరగకుండా స్టాపర్‌లను ఏర్పాటు చేశాం.

– నకిరేకంటి ధర్మా, ఎస్‌ఐ, చిట్యాల

ఘనంగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

- వేడుకలను ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి



గాత్ర కచేరి చేస్తున్న శ్రీనిధి వెంకటేష్

భానుపురి (సూర్యాపేట): సుధా బ్యాంకు 23వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. మారుతి విద్యాసంస్థల విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రఖ్యాత శాస్త్రీయ సినీ సంగీత గాయకురాలు శ్రీనిధి వెంకటేష్ గాత్ర కచేరి నిర్వహించారు. అంతకుముందు సుధా బ్యాంక్ నుంచి త్రివేణి ఫంక్షన్ హాల్ వరకు త్యాగరాజ స్వామి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, సుధా బ్యాంకు వైస్ చైర్మన్ నిర్మల, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, వై .వెంకటేశ్వర్లు, గండూరి కృపాకర్, సూర్యాపేట వర్తక సంఘం అధ్యక్షుడు గండూరి శంకర్, సుధా బ్యాంకు డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్, శంకర్ లాల్, శ్రవణ్ కుమార్, మీలా సందీప్ కుమార్, చంద్రశేఖర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రెండు ట్రావెల్ బస్సులు ఢీ..

- 12 మంది ప్రయాణికులకు గాయాలు
- చౌటుప్పల్ మండలం గుండ్లబావి వద్ద ఘటన



ప్రమాదంలో దెబ్బతిన్న ట్రావెల్ బస్సు

చౌటుప్పల్ : మండల పరిధిలోని గుండ్లబావి గ్రామ స్టేజీ వద్ద బుధవారం అర్ధరాత్రి రెండు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొనడంతో 12మంది ప్రయాణికులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైత్రి ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుంచి ప్రయాణికులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడకు వెళ్తుంది. చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా దాటిన తర్వాత ప్రయాణికులు మూత్రవిసర్జన కోసమని బస్సు కొద్దిసేపు నిలపాలని అడగడంతో గుండ్లబావి గ్రామస్టేజీ వద్ద డ్రైవర్ నాగేందర్‌బాబు బస్సును ఎడమవైపునకు నిలుపుతున్న క్రమంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఆరెంజ్ ట్రావెల్ బస్సు మైత్రి ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఈ రెండు బస్సుల్లోని ప్రయాణికులు విజయలక్ష్మి, సుమలత, అచ్చుతరామయ్య, కృష్ణమూర్తి, ఎలగయ్యతో పాటు మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటిన చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదంలో మైత్రి ట్రావెల్ బస్సు వెనుక భాగం, ఆరెంజ్ ట్రావెల్ బస్సు ముందు భాగం దెబ్బతిన్నాయి. సీఐ మల్లిఖార్జున్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై సైదులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


యువతకు పెద్దపీట వేయాలి



చేనేత కార్మికులతో చేయించిన శాలువాను మాణిక్‌రావు థాక్రేకు అందజేస్తున్న పున్న కైలాస్

మునుగోడు: కాంగ్రెస్ పార్టీలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు థాక్రేని టీపీసీసీ కార్యదర్శి పున్న కైలాస్ నేత కోరారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాణిక్‌రావు థాక్రేను ఆయన కలసి ఇటీవల ఆయన చేనేత కార్మికుల చేత భారత్ జోడో యాత్ర జిందాబాద్ అని ప్రత్యేకంగా చేయించిన శాలువాని బహూకరించారు. ఈ సందర్భంగా కైలాస్‌నేత రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితులను మాణిక్‌రావు థాక్రేకు వివరించారు. పద్మశాలీలకు రాష్ట్రవ్యాప్తంగా 10కి పైగా సీట్లు కేటాయించాలని కోరారు.

సర్పంచ్ అర్ధనగ్న నిరసన



అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న చీకటిగూడెం సర్పంచ్ వెంకటేశ్వరరావు

కేతేపల్లి: కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని పలు సమస్యలపై సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో తమ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో అధికారులు సహకరించడం లేదని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన చీకటిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ గుర్తించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకునేందుకు వస్తే ఎంపీడీఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కల్యాణలక్ష్మి దరఖాస్తులపై ధ్రువీకరణ కోసం సంతకాలు చేసేందుకు నిరాకరిస్తున్నారని మండిపడ్డారు. అధికారుల తీరును నిరసిస్తూ అర్ధనగ్నంగా సభావేదిక ముందు బైఠాయించారు. కొద్దిసేపటి తర్వాత తోటి సభ్యులు, అధికారులు విజ్ఞప్తి మేరకు ఆయన ఆందోళన విరమించారు.

లారీ, బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు



లారీ కింద ఇరుక్కున్న బైక్

చివ్వెంల : అతివేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన చివ్వెంల మండల పరిధిలోని తుల్జారావుపేట గ్రామ స్టేజీ వద్ద హైదరాబాద్–విజయవాడ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఓ బైక్‌ను లారీ వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరి కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. బాధితుల వివరాలు తెలియాల్సి ఉంది.

గుండెపోటుతో మహిళా కూలీ మృతి

మోటకొండూర్ : పత్తి తీసేందుకు వెళ్లిన మహిళా కూలీ గుండెపోటుతో మృతిచెందింది. మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన బొట్ల సుశీల(70) రోజు మాదిరిగా గురువారం ఉదయం పత్తి తీసేందుకు కూలీ పనికి వెళ్లింది. మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం నీళ్లు తాగి చెట్టు కింద కూర్చుని పడిపోయింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అంతకు ముందు ఎలాంటి గుండె సంబంధిత స్ట్రోక్ సమస్యలు రాలేదని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

యాకేష్‌పై రౌడీషీట్

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో ఈ నెల 5వ తేదీన ఇద్దరు మైనర్ బాలికలను కిడ్నాప్ చేసిన అదే గ్రామానికి చెందిన మేడబోయిన యాకేష్‌పై భువనగిరి రూరల్ పోలీసులు గురువారం రౌడీ షీట్ ఓపెన్ చేశారు. ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపురం గ్రామంలో ఇద్దరు మైనర్ బాలికల కిడ్నాప్ చేసినట్లు బాలికల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం యువకుడిపై కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ, రేప్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అదే విధంగా రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

బైక్‌లను ఢీకొట్టిన కారు

యాదగిరిగుట్ట రూరల్: మూడు బైక్‌లను వెనుక నుంచి వచ్చిన ఇన్నోవా కారు ఢీ కొట్టడడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన హైదరాబాద్– వరంగల్ ప్రధాన జాతీయ రహదారిలో యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నకందుకూరు గ్రామానికి చెందిన గవ్వల శ్రీనివాస్, పారుపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి వెంకటయ్య ప్రీమియర్ కంపెనీలో పని చేస్తున్నారు. రోజువారీగా కంపెనీ నుంచి పనులు ముగించుకుని పెద్దకందుకూరు నుంచి వంగపల్లి వైపునకు వేర్వేరు బైక్‌లపై వస్తున్నారు. వీరితో పాటుగా, జనగాం జిల్లాకు చెందిన మధు అనే వ్యక్తి కూడా ద్విచక్ర వాహనంపై వంగపల్లి వైపునకు వస్తున్నాడు. ఈ క్రమంలో ఆలేరు వైపు నుంచి ఇన్నోవా కారు అతి వేగంతో వచ్చి, రామాజీపేట గ్రామం వద్ద మూడు బైక్‌లను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో కారుతోపాటు బైక్‌లు రోడ్డు కిందకి పడ్డాయి. బైక్‌పై ప్రయాణిస్తున్న వట్టిపల్లి వెంకటయ్యకు తీవ్రగాయాలుకాగా.. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. గవ్వల శ్రీనివాస్, మధులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యాదగిరిగుట్ట ఎస్‌ఐ సీహెచ్ శేఖర్ తెలిపారు.

భారతీయ సంస్కృతిని కాపాడేది పండుగలే..

- జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్



డీఏవీ పాఠశాల మైదానంలో నిర్వహించిన భోగి వేడుకల్లో సీఈ మంగేష్‌కుమార్

నాగార్జునసాగర్ : పండుగలే భారతీయ సంస్కృతిని కాపాడుతూ వారసత్వంగా ముందు తరాలకు చేరుస్తున్నాయని నాగార్జునసాగర్ విద్యుదుత్పాదన కేంద్రం తెలంగాణ చీఫ్ ఇంజనీర్ మంగేష్‌కుమార్ అన్నారు. గురువారం సాగర్‌లోని పైలాన్ కాలనీలో ఉన్న డీఏవీ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానమంతా రంగవల్లులు, భోగి మంటలు వేసి, భోగిపండ్లు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలతో విద్యార్థులు అలరించారు. ఈ వేడుకలకు మంగేష్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులతో పాటు జెన్‌కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

తిరునగరి శ్రీనివాస్‌కు డాక్టరేట్



ఆలేరురూరల్ : ఆలేరుకు చెందిన తిరునగరి శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి సినారె కవిత్వంలో ప్రయోగాలు – పత్రికలు అన్న అంశంపై పరిశోధన చేసినందుకు ఆ విశ్వవిద్యాలయం గురువారం ఆయనకు డాక్టరేట్‌ను ప్రకటించింది. రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ఎస్‌ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో జ్ఞానపీఠం పురస్కార గ్రహీత సినారె సాహిత్యంపై పరిశోధన చేసి సిద్ధాంతం గ్రంథాన్ని రాసి విశ్వవిద్యాలయానికి సమర్పించి డాక్టరేట్ పొందారు.

క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బొమ్మలరామారం : మండలంలోని తిర్మల గిరి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్న మెంట్‌ను గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భం గా సుదగాని హరిశంకర్ గౌడ్ రూ.10వే ఆర్థిక సాయం అందజేశారు. నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మురళీధర్ రెడ్డి, జగ్గర్ల ఆనంద్ గౌడ్, రంగా రామాగౌడ్, సర్పం చ్‌లు నూనవత్ అశోక్,రమాదేవి రాంరెడ్డి, బట్కీరు బీరప్ప,తిరుమల్ రెడ్డి, బైరగోని మహేష్ గౌడ్, ఆరె కుమార్, గణేష్,గూలారి నర్సింహ, పరిధ మహేష్ పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను పరిరక్షించాలని వినతి

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలోని వక్ఫ్ భూములను పరిరక్షిం చాలని కోరుతూ గురువారం కొలనుపాక గ్రామం ముస్లింలు, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ కిష్టయ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సర్వే నెంబర్ 1646, 1647లోని 14 ఎకరాల భూ మిని కొంత మంది ప్రైవేటు వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మజర్ ఆవాజ్, ఎంఏ ఇగ్బాల్, ఎండీ సలీం, నర్సింహులు, పాల్, ఇబ్రహీం, ఉస్మాన్, అక్బర్, పాషా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటాలు చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల కేం ద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు దోడ యాదిరెడ్డి, వినోద్‌రెడ్డి, జీ.శ్రీనివాసా చారి, చింతకాయల నర్సింహ, బాలకృష్ణ, కిర ణ్, కృష్ణ, భిక్షం, నర్సింహ, శంకరయ్య తదిత రులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వ్యాస రచన పోటీలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై గురువారం వ్యాస రచన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది నాగ రాజు, కె.నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

భువనగిరిటౌన్ : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థు లకు న్యాయం చేయాలని కోరుతూ వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ ఆధ్వ ర్యంలో గురువారం బీఆర్ అంబేద్కర్ విగ్ర హానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షకిల్, సాయినివాస్, రాకేష్, శ్రీనివాస్,ఉమేష్, ముబీన్, రేవంత్, దిలీప్, వసీం ఉన్నారు.


ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

రామన్నపేట : మండల కేంద్రంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ జన్మదిన వేడు కలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్, తోటకూరి అం జయ్య, గురుకు శివ, ఎండీ ఎజాజ్, మహ్మద్ జానీ, రాయిని అంజయ్య, బట్టె క్రిష్ణమూర్తి, రమేష్, కరుణాకర్, బట్టె సంతోష్, రిజ్వాన్, ఇంతియాజ్, గాదె నారసింహ, ఇబ్రహీం, కాలేరు సత్తయ్య, మారయ్య పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి

సంస్థాన్ నారాయణపురం: పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకంపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఎంపీడీఓ రాములు, ఎంపీఓ నర్సింహ రావు, ఏపీఓ ప్రశాంతి, లహరి పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు గురువారం స్థానిక ఏఆర్ గార్డెన్‌లో ఫ్రెషర్స్ అండ్ ఫెయిర్ వేల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, డైరె క్టర్ సోమచందు, ప్రిన్సిపల్ మధిర మల్లేశం, అధ్యాపకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుండాల : మండలంలోని వస్తాకొండూర్, బండకొత్తపల్లి గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కు లను గురువారం బీఆర్ఎస్ నాయకులు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు హేమలతపూర్ణచంద్, గోపాల్దాస్ భిక్షమమ్మ వెంకన్న, దార సైదులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, హరితాదేవి, కోలుకొండ రాములు ఉన్నారు.

ఆదర్శనీయుడు వివేకానందుడు

జిల్లావ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించా రు. యువజన సంఘాలు, వివిధ పార్టీలు, స్వ చ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆయన విగ్ర హాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువత వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలన్నారు.

- సాక్షి,నెట్‌వర్క్


భువనగిరి : స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న గూడూరు నారాయణరెడ్డి, తదితరులు


భువనగిరి : స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు


వలిగొండలో..


భూదాన్‌పోచంపల్లి : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్


సంస్థాన్ నారాయణపురం: గుజ్జ గ్రామంలో..


ఆత్మకూరు(ఎం) : స్వామి వివేకానంద చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న యువకులు


చౌటుప్పల్ : స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు


రాజాపేటలో..


గుండాల : రామారంలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


తుర్కపల్లి: మాధాపూర్‌లో..


రామన్నపేట : స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


ఆలేరురూరల్ : వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న పడాల శ్రీనివాస్


మోత్కూరు : వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బొమ్మలరామారంలో..


యాదగిరిగుట్ట: వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను అందజేస్తున్న ఎస్సై సుధాకర్‌రావు


భువనగిరి : స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేవైఎం నాయకులు


అడ్డగూడూరులో..


భువనగిరి : యువటీం ఆధ్వర్యంలో..

మెగా రక్తదాన శిబిరం

మోత్కూరు : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలో ఇండి యన్ రెడ్‌క్రాస్, జీఎల్ఎన్ యువసేన సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌ప ర్సన్ టి.సావిత్రిమేఘారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సిం హ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ మండల చైర్మన్ కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు భాస్కరాచారి, చేపూరి సరస్వతి అనిల్, రామచంద్రు, చేతరాశి అంజయ్య, గుండు ప్రసాద్, నర్సిరెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ అలీ, అమ్మద్, నాగార్జున్‌రెడ్డి, దశరత, పోచం ప్రవీణ్, బందారపు శేఖర్, బీసు మత్స్యగిరి, ఎస్.శి వ, నవీన్, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

భువనగిరిటౌన్ : నిజామబాద్ జిల్లా కోటరిగి పాఠ శాల ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పార్టీల, ప్రజా సంఘాల, సామాజిక సంఘాల బాధ్యులు డిమాం డ్ చేశారు. గురువారం స్థానిక తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో యాదయ్య, సత్తయ్య, సత్యనారాయణ, చంద్ర మౌళి, వెంకన్న, నర్సిరెడ్డి, బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, నర్సింహా, రవివర్ధన్ పాల్గొన్నారు.

'కేఆర్' ఫౌండేషన్ సేవలు అభినందనీయం

యాదగిరిగుట్ట: ఆరుట్ల కమలాదేవి రామచంద్రా రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని కొత్త గుండ్లపల్లి గ్రామంలోని వృద్ధులకు గురువారం చేతి కర్ర లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేఆర్ ఫౌండే షన్ ప్రతినిధి ఆరుట్ల సుశీలాదేవి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బండి జంగమ్మ, రాజయ్య, పెంటయ్య, బబ్బూరి శ్రీధర్, మహేందర్, బం గారు, ముక్కెర్ల పెంటయ్య, రాజు పాల్గొన్నారు.

లేబర్ పాలసీ చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట: మండలంలోని దాతారుపల్లికి చెం దిన బొల్లారం భాస్కర్ గతేడాది మృతి చెం దాడు. లేబర్ పాలసీ నుంచి మంజూరైన రూ.1.30లక్షల చెక్కును మృతుడి భార్య రేణుకకు గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, టీఆర్ఎస్ కేవీ పెయింటర్ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు పంగ కిషన్ అందజేశారు. అదేవిధంగా లేబర్ కార్డు ఉన్న ఆలేరు మండలం కొలనుపాకకు చెం దిన తుడుం గణేష్, బీమని శ్రీధర్, కొల్లూరుకు చెం దిన పంగ నరేష్‌ల సతీమణిలకు ప్రసూతి కానుక కింద ఒక్కొక్కరికి వచ్చిన రూ.30వేల చెక్కులను అందజేవారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, నర్సింగ్‌రావ్, దశరథ, రవి, రాంచందర్, రమేష్, గోవర్ధన్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన పలువురు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండు వాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో క్లెం ముత్తిలింగం, నారసింహ, నగేష్, ముగ్గ వీరయ్య, మత్స్యగిరి, శిరిసాల యాదగిరి, రాములు, సాలయ్య, అయోధ్య, స్వామి,క్లెం యాదయ్య, చెన్నకిష్టయ్య,జగదీష్, ధర్మనందన్, జగన్నాథం, గురిశెట్టి,వానరాశి కాశయ్య, సైదులు, అయోధ్య, శంకరయ్య తదితరులు ఉన్నారు. కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు మం


పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

దడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పున్న జగన్మోహన్, నంద్యాల భిక్షంరెడ్డి, మ్యంపాటి శ్రీనివాస్‌గౌడ్, ప ట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వలిగొండ : మండలంలో పహిల్వాన్‌పురంలోని ఏజే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి లలితా, దంపతులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎలిమినేటి మనోజ్ రెడ్డి, మనిత్ రెడ్డి, బండారి నరేష్, వెంకట్ రెడ్డి, అనిత, శ్యామల జ్యోతి, బద్దం బాగ్యమ్మ, వనగంటి రమేష్, జహం గీర్, మల్లేష్, శ్రీనివాస్, శ్యామల రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ముగ్గులు, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు బహుమతులు అందజేశారు.


వలిగొండ : బహుమతులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఈ కార్యక్రమంలో బొనగిరి గణేష్, కంతి విక్రం, సుర్జిత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నెమిల, రఘునాథ పురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశా లల్లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

- సాక్షి,నెట్‌వర్క్


భువనగిరి : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


భూదాన్‌పోచంపల్లి : లిటిల్ ఫ్లవర్‌స్కూల్‌లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


చౌటుప్పల్ : కృష్ణవేణి హైస్కూల్‌లో భోగి మంట వేసుకుంటున్న చిన్నారులు, ఉపాధ్యాయులు

'కంటి వెలుగు'పై ప్రజలకు అవగాహన కల్పించాలి

భువనగిరి : ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న కం టి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ నరాల నిర్మల అన్నారు. గురు వారం మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలకు ఎ ంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావే శంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా సీఈఓ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ యామిని, సర్పంచ్‌లు, నవీన్, విజయ ఉన్నారు.

ఆలేరురూరల్ : కంటి వెలుగుపై ప్రజలకు అవ గాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంక రయ్య అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై మున్సిపాలిటీ అధికారులకు ఏర్పాటు చేసిన అవ గాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీప్ర సాద్, వైస్ చైర్మన్ మాధవి, కౌన్సిలర్లు నర్సింహులు, బేతిరాములు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గందమల్ల అశోక్ అన్నారు, గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవగాహన స మావేశం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎండీ సలీం డాక్టర్ నవీన్‌కుమార్, స ర్పంచ్‌లు, పం చాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామన్నపేట : అధికారులు, ప్రజాప్రతినిధులు



భువనగిరి : మాట్లాడుతున్న ఎంపీపీ నిర్మల


ఆత్మకూరు(ఎం): మాట్లాడుతున్న ఎంపీపీ

సమన్వయంతో పనిచేసి రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ కన్నె బోయిన జ్యోతీబలరాం అన్నారు. గురువారం మం డల పరిషత్ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్ర మంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగిరెడ్డి, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, అశ్వినికుమార్, సీడీపీఓ శైలజ, ఏపీఓ పున్న వెంకన్న, ఎంపీఓ రాజు పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలో చైర్‌పర్సన్ సావిత్రి అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై సమావేశం నిర్వ హించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైద్యాధికారి హేమంత్‌కుమార్, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేం దర్ గుప్తా, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, ఎంపీ డీఓ యాదగిరి, వైద్యాధికారి విలియం కేరీ, స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాప్రతినిధులకు, అధికారులు, సిబ్బం దికి ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, వైద్యులు విజయ్, మోసెస్‌రాజ్, ఎం పీఓ ఆకుల కృషన్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కంటి వెలుగుపై ప్రజలకు అవ గాహన కల్పించాలని ఎంపీపీ దర్శనాల అం జయ్య అన్నారు. గురువారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొనిమాట్లాడారు. అనంతరం పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సం ఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, మండల వైద్యాధికారి ప్రవీన్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జగదేవ్‌పూర్ చౌరస్తాలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింహా స్వామి , అశోక్, పేరప్ప రాములు, సాబన్‌కార్ వెంకటేష్ ఉన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం క్యాలెండర్‌ను గురు వారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, రాము, సాయి కుమార్ యాదవ్, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, రవి, శ్రవణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

చౌటుప్పల్: స్వామి వివేకానంద జయంతిని పుర స్కరించుకుని పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువ జన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం చిత్రలేఖనం, ముగ్గులు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, చేనేత సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కం దగట్ల భిక్షపతి, గోశిక నర్సింహ, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోశిక బాలనర్సింహ తదిత రులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి శివగల్ల నవ్య ఉన్నత చదువుల కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లిం గయ్య గురువారం రూ.50వేల ఆర్థికసాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటెపల్లి సిద్ధ మ్మయాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, ఈర్లపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన దాసరి కిష్టయ్యకు గురువారం రాజీవ్ స్మారక ట్రస్టుఆధ్వర్యంలో రూ. 20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎం.ఏ.ఖయ్యూం , నల్ల నర్సింహ, వల్లబోతు నారాయణ, బత్తుల శ్రీహరి, ఊదరి శ్రీనివాస్, కొంతం పద్మ, భార్గవ్, బద్రి పోషయ్య, ఊదరి శంకర్, డాకోజి సతీష్, రవి పాల్గొన్నారు.

ఉచిత బియ్యం అందించాలి

మోత్కూరు : చౌక ధరల దుకాణాల్లో నిరుపేదలకు అందజేస్తున్న సబ్సిడీ, ఉచిత బియ్యాన్ని అందిం చాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ షేక్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, గుండు వెంక టనర్సు, రాచకొండ రాములమ్మ, కరుణాకర్, అలివేల, దయ్యాల చంద్రయ్య, జటంగి వెంకయ్య, పనికర రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మొరిగాడి యాదగిరికి నివాళి

ఆలేరు : ఆలేరు సీపీఎం కార్యాలయంలో కమ్యూ నిస్టు నాయకుడు మొరిగాడి యాదగిరి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీఐటీయూ మండల కన్వీనర్ మొరిగాడి రమేష్, నాయకులు గణగాని మల్లేష్, పాలు, గణేష్, మహేష్, అజయ్, చెన్న రాజేష్, ఎలుగల శివ, అశోక్ పాల్గొన్నారు.

పరిశ్రమలను మూసివేయించాలని వినతి

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల రసాయన పరిశ్రమలను మూసివే యించాలని కోరుతూ కొండమడుగు గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తు లు గణేష్‌రెడ్డి, రాజేష్, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, స్వామిగౌడ్, చంద్రశేఖర్, శ్రీకాంత్, భాస్కర్, రమేష్, రవిశ్రీరాం పాల్గొన్నారు.

విద్యార్థి చందనకు సన్మానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయ 8వ తరగతి విద్యార్థి చందనను గురువారం ప్రిన్సిపల్ కె.సరోజమ్మ సన్మానించారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఇన్ స్పైర్ అవార్డుల ప్రదర్శనలో క్విజ్ పోటీలో పాల్గొని ద్వితీయ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుర్కపల్లి: పండుగ సమయాల్లో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ పండుగ సమయాల్లో ఊరెళ్తే ఇంటికి తాళం వేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.